Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, TJESDAY, 1-12-42 ★ No. 217

లాట్వియాకు 60 మైళ్లలో రష్యను సేన

యుద్ధ భవిష్యత్తు

(83)

సేనాధిపతులలో హిట్లరు సంప్రదింపులు

అక్షరాజ్యాలు ట్యూనిసియా ఖాళీచేయునా?

న్యూయార్కు, నవంబరు 30:—

ఆఫ్రికాలో యిరుకుంచు జరుగవలసిన యుద్ధచర్యలవిషయమై చర్చించుటకుగాను హిట్లరు బర్చెస్ గార్డెనులో తన సేనాధిపతుల ప్రత్యేకసభ నొకదానిని సమావేశపరిచెనని, న్యూయార్కు టైమ్సు బరసివిలేఖరి ఇటలీలో ప్రభుత్వరహస్యములు తెలిసినవారినుండి వచ్చినవార్తల నాధారముచేసుకొని తెలుపుచున్నాడు. ఈ సమయమునందే రోములో సూచి ఒకటళ జరిగెనని యా సభకు టునీసియాయందలి జర్మను సేనానాయకుడగు జనరల్ మెహరింగు అధినదళాధిపతియగు మార్షల్ మిల్చిగారలు హాజరైరనియు తెలుపుచున్నాడు.

టునీసియానుండి అక్షసైన్యముల ఉపసంహరణ

అలెగ్జాండ్రియా అక్షరాజ్యముల వశమగుకొనున్నదని రోమెలు సేనాని మొదట గట్టి నమ్మకముతో నుండెను. రోములో బాగా తెలిసినవారు ఈ నమ్మకమును పరిహసించి యుండిరి. ఇట్టిగా రిప్పుడు టునీసియాలో, ట్రిపోలీలనుండి అక్షసైన్యములన్నియు ఆగు నోజులలో వెళ్లిపోవునని బహిరంగముగా పేర్కొనుచున్నారు.

వసిఫిక్కు సముద్రంలో జర్మనువావ

8 వేల టన్నులనావ ఆత్మనిధ్వంసం

సైరుతిపసిఫిక్కు, నవంబరు 30:—

పసిఫిక్కు సముద్రంలో 8 వేల టన్నుల జర్మను యుద్ధసహోదరనావ మిత్రమండలి నావలచేనిరోధింపబడెను. ఆ జర్మనునావ ఆత్మనిధ్వంసం మొనర్చుకొనెను.

బూనావద్ద జపాను సేనలను దింపుటకు వచ్చిన 4 జపాను డెస్ట్రాయరు నావలలో రెండింటినిమీద 800 పౌనుల బాంబులను నుత్రవిమానాలు వేయగా రెండు తునులబడెను నిగియుండెను.

పూర్వపై బ్రిటిష్ విమానదాడి

విశేషస్థాయము కలిగెను

ఢిల్లీ, నవంబరు 30:—

బర్మాలోని మాగ్వేమీద బ్రిటిష్ విమానాలు దాడివెడలి బహుశరీరంలను అచటి జపాను విమానాశ్రయంమీద కాల్చెను. అచటనున్న జపాను సైనికులకు దెబ్బలు తగిలెను. స్కాగ్లాద్వద్ద బర పెట్రోలు కొట్టు తనులబడెను. కిరసనాయిలు సద్ధిచేసే యంత్రాగారమున్నూ, బర నిస్తన్త్రీవార్తా కార్యాలయ భవనమున్నూ ధ్వంసమైనవి. బ్రిటిషు విమానాలు భద్రంగా తిరిగివచ్చెను.

ఇటలీలో తీవ్రమగు అశాంతి

గొప్ప పరివర్తనములు జరుగనున్నవి

కార్డెల్ హాల్ సూచన

వాషింగ్టన్, నవంబరు 30:—

ఇటలీ ఆంతరంగికస్థితిలో గొప్ప మార్పు కలుగజేయు పరివర్తనలు జరుగునని అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రభుత్వమువారు తలచుచున్నట్లు కార్డెల్ హుల్లుగారు సూచించిరి. యుద్ధము చేసి చేసి విసిగి, వేసారియున్న ఇటలీ రాజ్యమునందలి వివిధ ప్రాంతములలోను తీవ్రమగు అశాంతి ప్రబలుటలో నెట్టి ఆశ్చర్యమును లేదని ఆయన చెప్పెను.

తిరుగబడవలెనని ఆల్బేనియాకు సూచన

1939 సంవత్సరమందే ఫ్రెంచివారు తమదేశము పైదండయాత్రచేసిన ఫాసిస్టు యజమానులపై తిరుగబడవలసినదని నేను కార్డెల్ హుల్ గారు ఆల్బేనియా ప్రజలకు సూచనగావించెను. న్యాయసమ్మతములగు తమ హక్కులను స్వాతంత్ర్యములను భంగపరిచిన ప్రతి ఇటలీసైనికుని, కనబడగానే కాల్చివేయుట ఆల్బేనియా ప్రజల పరమధర్మమని హుల్ గారు చెప్పిరి.

శాసనోల్లంఘనము ప్రారంభింపవలెను

ఇటలీ ప్రజలకు సోషలిస్టుపార్టీ విజ్ఞాపన

లండను, నవంబరు 30:—

ఇటలీలో శాసనోల్లంఘనము ప్రారంభింపవలెనని ఇటాలియసోషలిస్టుపార్టీవారు ప్రచారము సాగించియున్నారు. ఈప్రచారము రహస్యముగా జరుగుచున్నను ముసులినీ రాజ్యాధికారము నెరపుచున్న ప్రాంతములన్నిటిలోను విరివిగా జరుగుచున్నది. సోషలిస్టు పార్టీ విజ్ఞాపనము బ్రిటనుచేరినది. దానిలో ఈక్రిందివిధముగా కలదు:—

ఇటలీ ఓడిపోవు రోజులు ఆసన్నమైనవి

యుద్ధములో ఇటలీ ఓడిపోవుట అనునది పరమసత్యమై నున్నది. ఈ ఓటమివలన, జర్మనీతోటాటు ఇటాలియన్ ప్రజలు దేనికై పోరాడుచుండిరో ఆ ఫలితము చేకూరును. అవసరమగు నిరంకుశ ఫాసిస్టు పరిపాలనము అంతమొందుచున్నది. ఫాసిస్టు నియంతృత్వ యుగమొక్క పునాదులిదివరకే కదలుచున్నవి. మనకు సామ్రాజ్యము చేకూర్చుటకు ఫాసిస్టులు వాగ్దానము గావించియుండిరి. కాని, వారు మన దేశమును జర్మనీవారి కాలనీగా మార్చివేసిరి. సైనికవ్యవస్థ నేర్పరచు నుద్దేశ్యముతో వారు యిదివరలో మన మెన్నడు వినియుండనన్ని కష్టములు ప్రజలకు కలుగజేసిరి.

ఇటలీ సైనికులు స్వభావసిద్ధముగా ధైర్యశాలురు మరియు సాహసములు కలవారు. వారు తగినంత ఆహారము, గుడ్డలు, ఆయుధపరికరములు యిచ్చినచో అసమర్థులగు సేనానులు నాయకత్వమును క్రిందివారిని యుద్ధములోనికి పంపిరి.

తీవ్రప్రతిఘటనకు సమయం

మన దేశమునకు విముక్తికలిగింపగలవారము మనమే గాని, ఆంగ్లేయులు కారు. తీవ్రప్రతిఘటనను ప్రారంభింపవలసినరోజు వచ్చినది. బహిరంగముగ ఆరుగురు బాటుచేయదగినసమయ మింకనురాలేదు. దేశమంతట సమ్మెచేయుసమయమునూడ యింకరాలేదు. కాని ప్రజలు పన్నులను లెక్కచేయకుండా యివ్వవలెను. యుద్ధ ఫాక్టరీలలో ద్రోహకార్యములు చేయవలెను లేదా పని మెల్లగా జరుపునట్లు చేయవలెను. సరుకు రవాణా శీఘ్రముగా జరుగకుండ చేయవలెను. తమ పంటలను ఫాసిస్టులహస్తగతము చేయుటకు రయితులు నిరాకరింపవలెను. ఇందువలన ప్రజలు అనేకకష్టములపాలు చేయబడుదురు. ఐనను, బానిసగా నూరు సంవత్సరములు బ్రదుకుటకంటే స్వేచ్ఛగా ఒక్కరోజు జీవించుట ఉత్తమము. శాసనోల్లంఘనము జనసామాన్యములో వ్యాపించునప్పుడు ఆప్రతిహతమై నియంతృత్వమును ఊడ్చివేయును.

ఇటాలియను సోషలిస్టుపార్టీని అధికారులు రద్దుచేసినను దానిలో కొన్ని లక్షల మంది సభ్యులున్నట్లు నమ్మబడుచున్నది.

మాస్కో స్టాలెన్గ్రాడు రంగములలో రష్యను విజృంభణము

స్టాలినుగ్రాడురంగమున డాన్, వాల్గాలమధ్య శత్రుసేనల దుస్థితి

మాస్కో, నవంబరు 30:—

స్టాలెన్గ్రాడురంగములోని రష్యనుసేనలు బాల్టిక్‌రాజ్యమగు లాట్వియా సరిహద్దుకు 60 మైళ్ల దూరములో నున్న నొవోసోకొలినికి పట్టణమునందు చేరుకొన్నవి.

ఉత్తరమున మాస్కోరంగంలో రెజెవు నగరపీఠములోను, రెజెవుకు తూర్పున జుస్టావ్ వద్దను యుద్ధము జరుగుచున్నది.

దక్షిణమున స్టాలిన్‌గ్రాడు రంగమున డాన్, వాల్గాలమధ్య జర్మనుసేనలను అన్నివైపులను రష్యనులు చుట్టివేసిరి.



స్టాలెన్గ్రాడు రంగం

మాస్కో, నవంబరు 30:—

స్టాలెన్గ్రాడు నుండి మాస్కోరంగము లోని వ్యాస్మావరకుగలగీతమీద రష్యనుల వత్తిడి గంటగంటకు ఎక్కువ వచ్చుచున్నది. ఉత్తరమునుండి ఈగీత వద్దకు శ్రోసిలోని వచ్చు మార్గమునగల జర్మనుశత్రుశ్రేణులను వారు ఫిరంగులబలముచే ఛేదింపగలిగిరి. మంచువర్షము కురియుచున్నను వారి సేనలు ప్రబలముగా ఇంతతీవ్రముగా యుద్ధము ప్రారంభింపగలిగెనని జర్మనులు ఆశ్చర్యనిమగ్నులయిరి.

వెలికీ ల్యూకీకిని మాస్కోరంగములోని రెజెవుకును మధ్యగల ప్రదేశంలో జర్మనుల కోటల పంక్తులు నాలుగుచోట్ల భేదింపబడెను.

స్టాలెన్గ్రాడు రంగంలో తూర్పు భాగమున ఈరీతిగా నుండగా పడమటిభాగమున లాట్వియాకు 60 మైళ్ల దూరమునగల నొవోసోకొలినికిని చేరుకొనుటతోపాటు నొవోసోకొలినికికి 20 మైళ్ల దక్షిణమునున్న నెవెలును కూడ రష్యనులు ముట్టడించిరి.

మాస్కోరంగం

మాస్కో రంగమున రెజెవు-వ్యాస్మాల మధ్య శీఘ్రవిమానసంరంభము హెచ్చినది. జర్మనుకాల్బలము నిశేషమగు టాంకుదళ మలసహాయముతో చాలా సార్లు తిరుగుదాడులు గావించినవి, రష్యనుల ఫిరంగుల ధాటికి ఆగలేక వెనుకకు పారిపోయెను. రష్యనులు తరుముకొనుచు ముందుకు వచ్చిరి.

ప్స్కోకోహోం, నవంబరు 30:—

రెజెవుపట్టణ సరిహద్దులవద్ద ఆగునెలల నుండి విడిసియున్న రష్యను సేనలస్థానమును కొన్ని నెలలనుండి పని లేక యుద్ధసుఖానకు తపించుచున్న రష్యనుసేనలు ఆక్రమించి పట్టణములో ప్రవేశించెను. పట్టణపీఠములో జర్మనులతో పోరాటము కొనసాగుచున్నది. రష్యనుల ఫిరంగులవల్ల జర్మను ఆక్రమణములో నున్న ఈపట్టణము చాలావరకు ఈవరకే ధ్వంసమైనది.

రెజెవుకు 10 మైళ్ల తూర్పున రెజెవు-మాస్కో రైలుమార్గమున జుస్టావ్ వద్దను, బియాలీ డెమియాన్స్కీల వద్దను యుద్ధము చాలా ముమ్మరముగానున్నట్లు జర్మను రేడియో ఒప్పుకొనెను.

ఒక్క రోజులో 7600 మంది జర్మను సైనికులు, సైనికాధికారులు ఇచ్చట యుద్ధభూమిలో మరణించిరి. చాలా స్థలములు వారు ఖాళీచేసిరి 12 పెట్రోలు నిలయలు వారిని ధ్వంసమైనవి.

వరోనెజు రంగం

మాస్కో, నవంబరు 30:—

వరోనెజు రంగమున గొప్పయుద్ధము ప్రారంభించు నుద్దేశ్యముతో రష్యనులు చాలా సేనలను తెచ్చి చేర్చుచున్నట్లు జర్మనులు నాలుగురోజులనుండి ప్రకటించుచున్నారు. విమానములమీద జర్మను లిచ్చటికి సేనలను చేర్చి ప్రతిఘటించుటకు సర్వసంసిద్ధులగుచున్నారు. కాని రష్యను పురోగమనమును ఆపగలిగిన బలము వీరికి ఉన్నట్లు తోచదు.

సర్ సప్రూ

అమెరికాగుండి ఆహ్వానము

భారతదేశ నిజస్థితులను తెలుపవలెనని కోర్కె

న్యూయార్కు, నవంబరు 30:—

భారతదేశమునందలి నిజస్థితులను తెలియజేయుటకై అమెరికా రావలెనని అమెరికా యందలి ఇండియా లీగువారు సర్ తేజబహద్దూర్ సప్రూగారికి ఆహ్వానము పంపియున్నారు. సదరు లీగుఅధ్యక్షుడగు, అ. భా. కాంగ్రెస్ కార్యనిర్వాహక కమిటీలో మాజీ సభ్యుడగు జే. జే. సింగుగారు లీగు పక్షమున సర్ సప్రూగారికి కేబిలువార్త పంపెను. ఇందువిషయమై జే. జే. సింగుగారు రాయిటర్‌తో నిట్లుచెప్పిరి:—

ఆసియాలో మిత్రమండలి విజయమునకు ఆటంకముగా నున్న భారతరాజకీయప్రతిష్టంభనము విషయమై అమెరికా ప్రజలకు అపరిమితమైన శ్రద్ధకలదు. ప్రతిష్టంభనివారణకు సర్ తేజబహద్దూర్ సప్రూ చాలయోక్కువగా తోడ్పడగలరు.

వీషీ ఆక్సిసుతో చేరవలెను

కాబినెటు నిర్ణయరహస్యం

న్యూయార్కు, నవంబరు 30:—

ఉత్తరాఫ్రికాలో బ్రిటిషు అమెరికను సేనలు దిగినపుడు జర్మనీ విషీప్రభుత్వాన్ని మిత్రమండలివారు యుద్ధం ప్రకటించి ఆక్సిసులో చేరమని కోరగా విషీ కాబినెటు అందుకు అంగీకరించలేదని, 8 మంది ప్రతికూలంగాను ఆర్గురు అనుకూలంగాను ఉండిరని ఫ్రెంచి నాకాదళం ఆత్మధ్వంసం అయ్యేవరకు విషీసేనలోనున్న ఒక ఫ్రెంచి రాజకీయవేత్త యూరోపులో బైటబెట్టెను.

అబర్టు ద్వీపములో యుద్ధ సమాప్తము

ఫ్రెంచిసైనికుల ప్రతిఘటన అంతమొందినది

లండను, నవంబరు 30:—

రీయూనియను ద్వీపములో ఫ్రెంచివారి ప్రతిఘటనము అంతమొందినటును యుద్ధము ఆపుచేయబడినట్లును అధికారులు ప్రకటన చేసిరి. పోరాటము ఆపివేసినట్లు రెండు గంటలలో తెలుపవలసినదనుగూ, లేదా పోరాడుచున్న ఫ్రెంచివారు ద్వీపమునందలి కొన్ని లక్ష్యములపై జాడిచేతనునియం ఆయుధబలముతో ద్వీపమును జయించుతరనియు నేటి ఉదయము పోరాడుచున్న ఫ్రెంచిసేనల అధిపతి ద్వీపగవర్నరు ఆబర్టుకు అంత్యసందేశ మంపెను. అందుపై గవర్నరు ప్రతిఘటనము మానుటకు నిశ్చయించి తన నిర్ణయమును తెలియజేసెను. ఫ్రెంచి అధికారులు ద్వీపమునుండి వెళ్లిపోగోరు వారిని కుటుంబ సహితముగా వెళ్లనిలెను. వారి ఆస్తికి రక్షణ మొసంగవలెను. అను షరతును పోరాడుచున్న ఫ్రెంచి సైన్యాధిపతి అంగీకరించుచో ప్రతిఘటన ఆపుచేయబడు నని ఆయన తెలిపెను.

శాంతనుపై చైనాసేనల దాడి

చైనాలో బ్రిటిషువార్లమెంటు ప్రతినిధుల పర్యటనం

చుంకింగు, నవంబరు 30:—

కాంటను నగరముయొక్క యీశాన్య పరిహద్దులవద్ద నున్న జపాను పటాలముల బారకీసులమీద చైనాసేనలు దండెత్తెను. జపాను సైనికులకు చాలానష్టము కలిగెను. చికియాంగు రాష్ట్రంలోకూడ జపాను సేనలకు చాలానష్టం కలిగెను.

షాచెంగువై జపానునావల ఘోరంగికాల్పులు

ఘూకేకు లాట్వియాలోని షాచెంగు అను కోస్తాపట్టణముమీద జపాను యుద్ధనావలు ఫిరంగులను కాల్చెను. కోస్తానుంచి చైనావారు ఆజపానునావలమీద తిరిగి ఫిరంగులను కాల్చిరి. 8 గంటలు యుద్ధం జరిగినపిమ్మట జపాను నావలు వెనక్కుమళ్లబడెను.

కాంటన్నుపై అమెరికను విమానదాడి

లండన్, నవంబరు 30:—

సుప్రసిద్ధ రంగూను అమెరికను విమానాలు చైనాలోని కాంటను నగరంమీదకు దాడి వెళ్లి ఎక్కువగా 20 జపాను విమానాలు నాశనంచేయబడెను. 10 వేల టన్నుల జపాను నావ ముంచబడెను. మరొకనావ నష్టపరచబడెను.

ఒక "డొమినియన్" పాలిసీ మీవద్ద వుంటే

యుద్ధం మిమ్ము బాధించదు.

భీమా చేసికొనుడు:—

డొమినియన్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

(హెడ్ ఆఫీసు: 15, క్లయివ్‌వీధి, కలకత్తా.)

భారతీయులచే నిర్వహింపబడుచు దినదినాభివృద్ధి గాంచుచున్న దేశీయ సంస్థ.

నూటికి నూరుపాళ్లు భద్రప్రదమైనది

నమ్మకము - సేవ.

వివరములకు:—

శ్రీమతి ఏ. సరళాదేవి,

మద్రాసు, హైద్రాబాద్, మైసూరు సంస్థానములకు చీఫ్ ఏజంట్లు.

స్వాతంత్ర్యం కోర భారతీయులకు గల హక్కు

నిరోధవిధానం అనుసరించుటతో బాధ్యత అంతమొందదు

బ్రిటనుకు సర్ రాధాకృష్ణను హెచ్చరిక

కాశి, నవంబరు 29:—

నేను మధ్యాహ్నము కాశీలో హిందూ విశ్వవిద్యాలయ భవనములందు విశ్వవిద్యాలయ పట్టప్రదానసభ జరిగినది. వైస్ ఛాన్సలరు సర్ సర్వేపల్లి రాధాకృష్ణగారి సభలో నుపన్యసించుచు నిట్టుల తెలిపిరి:—

భారతజాతి పతనము

"ప్రపంచమునందన్ని దేశములకును భారతదేశ మిచ్చుయగలసందేశ మొకటి కలదు. సమస్త జాతులకును దుఃఖోపశమనమును కలింపదగిన ఆధ్యాత్మిక విజ్ఞాననిధులు భారతదేశమునందపాదుగనున్నది. ప్రాచీనకాలమున ఆధ్యాత్మికముగను నైతికముగను ఆర్థికముగను మహోన్నతస్థితి బడయగలిగిన యీ గొప్ప భారతజాతికి నే డిట్టినీచస్థితి కలిగెనుకు చాలమంది కర్తవ్యకమైన ఆశ్చర్యము కలిగినది. సన్నిహిత పూర్వకాలమునందేమన దేశములో క్షీణదశయును మనోదౌర్బల్యమును ప్రారంభమైనవి. అనేక శతాబ్దముల వరకును జగద్విఖ్యాతమును విజ్ఞానమును అసంఖ్యాకులగు మనిషులును భారతదేశమునందు కలిగియుండుట వలన ప్రాచీన మహోన్నత స్థితికి భిన్నము కాకుండ భావిస్థితిని నిర్ణయించుకొనుటకు తనకు స్వాతంత్ర్యముండవలెనని కోరుటకు భారతజాతికి హక్కు కలదు.

స్వాతంత్ర్యం కోరుటకు కారణము

భారతీయులు దేనికుకు స్వాతంత్ర్యమును కోరుచున్నారు? సమగ్రతను బహుసీన నీతికిని ప్రేమకును సంబంధించిన పాఠములను ప్రపంచమునందన్ని దేశములవారికిని బోధించుటకు తమ కవకాశము లభించుట కొరకే. విదేశీయుల పరిపాలనకు లోబడిన దేశమునందలి ప్రజల ఆత్మలు పూర్తిగా నిస్తేజములగునను విషయము విదేశీయుల పరిపాలనకు పాల్పడిన దేశములవారు తప్పయితరదేశములవారు తెలుసుకొనుట అసంభవము. స్వాతంత్ర్యము ముఖ్యతమమును అగాధము నను నొకశక్తి.

చర్చిలుగారి ప్రసంగాలు

చర్చిలు ప్రధాని ఇటీవల కామన్సుసభలో నుపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

"ఇండియాలో బ్రిటిషువారి పరిపాలన మేర్పడిన పిమ్మట యిదివరకెన్నడును ఇండియాలో బ్రిటిషుసైన్య మింత హెచ్చుగా

(2 వ పేజీ చూడుడు)

(2 వ పేజీ చూడుడు)

సీసా 1 8 12 అణాలు.

నోటీసు

కృష్ణా జిల్లా కోర్టులో
O. S. 87/32 E. P. 16/42

వాదులు:—కంటేటి వెంకటశేషావతారం వగైరా.
ప్రతివాదులు:—4. చోడవరపు రాజనరేంద్రరావు, 5 యీ వేణుగోపాల కృష్ణారావు, 7. యీ సీతారామమ్మ.

పై నెంబరులో 4, 5, 7 ప్రతివాదులకు Sale Notices ఎన్ని పర్యాయములు చేయించినప్పటికీ పర్యవసానంచున ప్రతివాదులకు నిమిత్తం ది 11-12-42 తేదీ యిదా వేసినారు. గనుక సదరు ప్రతివాదులు ఏ ఏమైన ఆక్షేపణ వున్నయెడల వాయిదా రోజున పగలు 10 ఘంటలకు కోర్టుపనివేళయి ఆక్షేపణ తెలుపుకోవలెను. లేనిచో వారి ఎక్స్‌పార్టీ చేయబడును.

చేసిన వెంకటప్పయ్య,
వాదుల తరఫు వకీలు.

గ్రామీణ వైద్యసంఘములు స్థాపించుటకై
ఆంధ్ర వైద్యమండలి అధ్యక్షులు
శ్రీ డాక్టరు
ఆచంట లక్ష్మీపతిగారి
సంచార కార్యక్రమము

డిసెంబరు 4:— ఫిమడోలు, ఆనంతపల్లి, తాడేపల్లిగూడెం, పెంటపాడు, పిప్పర అర్థకరం, గణపవరం, నిడమర్రు.
డిసెంబరు 5:—ఉప్పులూరు, ఉండి, ఆకివీడు, పెదమిరం, బొండాడ, నరసాపురం, భీమవరం, వీరవాసరం, చిక్కాల, పోడూరు.
డిసెంబరు 6: పెనుగొండ, పెనుమంట్ర, పాలకొల్లు, నరసాపురం, మంచిలి, అత్తిలి, తేలుకుంచి, తణుకు.
డిసెంబరు 7:— కానూరు, నిడదవోలు, కొవ్వూరు, ప్రక్కిలంక, తాళ్లపూడి, గోపాలపురం, కానవరపుకోట, ఏలూరు రాత్రి మెయిలుకు బెజవాడ.

విచిత్రం:—సిద్ధి జాతకఫలాలు! పాపికొండ యోగిగారు విద్యధర పత్రిక సుస్థితిని బట్టి ఏంటి, ఇంకా ఏంటి మాట్లాడి ఇండిక కోరినవారికి పంపుతున్నారు. ఇష్టే గత ఫలాలు ప్రాప్తం. ఆ నివర్తనం తూచిన 1 రూ. 2 రూపాయల్లో యుద్ధేక ఫలాలు చెప్తాం" అన్నారు. ఉడయ తారకం గమక్కు ఎల్లరు నిరర్థకందాం ఇండి "అత్రేయాశ్రమం - ద్వారపూడి - గోదావరి."

మహా సూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల.

విషమము, గర్భము పీ కారణములకై నైనను 4, 5, మాసములలో వికిలియనను "రుతు ప్రవర్తిని", గర్భస్రావంటి జరగకుండ, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.
సంతాన నిరోధము "పర్యతి" గర్భస్రావము మొదలు రిజర్వ్ కర్మములకారు. ఆరోగ్యమును, దీర్ఘకాల సౌందర్యమును కలిగియును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తాత్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయబడు.
KAVIRAJ R. CHAKRAVARTHY,
4, Debendra Ghosh Road(A,P,M.)Calcutta.
Phone South 308

APPLICATIONS INVITED
FOR SERVICE IN THE
INSPECTORATE
OF FOODSTUFFS AS
VICEROY'S COMMISSIONED
OFFICERS (TECHNICAL)

VACANCIES exist in the Inspectorate of Foodstuffs for Indian Chemists, Graduates of Universities, possessing a minimum standard of scientific training such as the B.Sc. degree. These Chemists will be appointed Viceroy's Commissioned Officers of the Royal Indian Army Service Corps and will be employed in the Inspectorate of Foodstuffs. "The minimum pay and allowances are Rs. 160/- per mensem—in addition, free ration, free clothing, free quarters. Service within Indian limits only."

FOR FURTHER PARTICULARS APPLY TO THE NEAREST RECRUITING OFFICE SITUATED AT:
PESHAWAR, RAWALPINDI, LAHORE, JULLUNDUR, DELHI, LUCKNOW, AJMER, POONA, BANGALORE, CALCUTTA, LANSDOWNE

గంటలవంశాంగం

చిత్రభాను సం॥ కార్తీక బ॥ నవమి
1942 సం॥ డిసంబరు 2 బుధవారం
ఉ॥ న ప 2-45 ఉ ప రా 1-24 వర్జ్యం ఉ 8-1 మొ 9-40 కు.
బ॥ దశమి డిసంబరు 3 గురువారం
సు॥ ద ప 2-46 హ రా 1-45 వర్జ్యం ప 9-56 మొ 11-33 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ డిసంబరు 1 తేది
మంగళవారము

చర్చిల్ మంత్రి

ఆపదలందు ధైర్యము, అభ్యుదయమందు నోర్పు, సభలందు వాక్పాటవము, యుద్ధమందు విక్రమము, యశస్సునందు అభిరుచి ఈదృశ గుణాలు మహనీయుల కుండదగినవి. వీటిలో కొన్నిగుణాలు బ్రిటిషు ప్రధాని చర్చిల్‌గారిలో మూర్తీభవించి వున్నవనటానికి సందేహం లేదు. చర్చిల్ యోధుడు; నిర్భీకుడు; మహావక్త; యశస్కాముడు. అతని ఆత్మవిశ్వాసం అచంచలమైనది. అతని పరాక్రమం మొక్కవోనిది. అతని సాహస మెంతో, నిగ్రహమంత. బ్రిటిషు యుద్ధమంత్రివర్గానికి నాయకుడుగ, బ్రిటిషు యుద్ధశకటానికి సారథిగ, ఈ మూడేండ్లలోను అతడు చూపిన రాజ్యాంగ పర్యవహణమూ, రణకోవిదత్వమూ మెచ్చదగింది. హిట్లరు, ముసోలినీల వంటి నిరంకుశులనూ, నియంతలనూ ఎదర్చటానికి చర్చిల్ వంటి వ్యక్తి ఈ సమయంలో తమకు నాయకుడుగ లభించటం ఆంగ్లేయుల అదృష్టమనే చెప్పవచ్చు.

తన 68 వ జన్మదినోత్సవం రోజున, నిన్న బ్రిటిషు ప్రధాని చేసిన యుద్ధసమీక్ష అతని రణప్రజ్ఞానానికి నిదర్శనం. ఈ సమీక్షలో చర్చిల్ సంగ్రామరంగం యావత్తూ సింహావలోకనం చేసి, వివిధరంగాల్లోనూ భాగ్యరేఖ మిత్రరాజ్యాలవైపు ఏవిధంగా తిరుగుతున్నదో సూచించారు. మిత్రుల విజయావకాశాన్ని గురించి ఆశను రేకెత్తించినప్పటికీ, శత్రువుయొక్క అపారబలసంపదలింకా క్షీణించలేదని హెచ్చరించారు. ఆసియాలో కంటె ముందు ఐరోపాయుద్ధం ముగియవచ్చుననీ, మొదట హిట్లర్, ముసోలినీల పీచమడచి, తరువాత తమ మిత్రులు అమెరికా, చైనాలకు, తమ బంధువులు ఆస్ట్రేలియా, న్యూజీలెండు ప్రజలకూ సహాయం రాగలమని అభయమిచ్చాడు. యుద్ధానంతరం యూరపులో శాంతి సంస్థాపనను గురించి చర్చిల్‌గారు కొంత వూహాగానం చేసి, తమ కోరికలు కొనలు సాగకుండా అంతటితో తుంచివేశారు.

ఐరోపా శాంతిని గురించీ, యూరపురాజ్యాల పునర్నిర్మాణాన్ని గురించీ అంతగా చర్చించిన బ్రిటిషు ప్రధానామాత్యుడు, పాతప్రపంచంలో పడివుండే ఆసియా, ఆఫ్రికా ఖండవాసులను గురించీ, 40 కోట్ల ప్రజలు గల ఇండియాను గురించీ, ఒక్క ముక్కయినా చెప్పనందుకు మే మాశ్చర్యపడటం లేదు. అట్లా చెప్పినట్లయితే ఆతడు విన్‌స్టన్ చర్చిలే కాడు. ఆ విధంగా మాట్లాడటం చర్చిల్ ధోరణికీ, బ్రిటిషు సంప్రదాయానికీ విరుద్ధం. "మాకున్నదానిని మేము చేజార నివ్వం." అని నిన్నగాక మొన్న సాటించిన చర్చిల్ మంత్రి, 'బ్రిటిషు సామ్రాజ్య విచ్ఛిత్తికిగాను నేను మంత్రిని కాలేదని' బింకంగా చెప్పుకున్న చర్చిల్ ప్రధాని, ఇంతలో మారతాడని అనుకోవడం ఎలాగ? విన్‌స్టన్ చర్చిల్‌వంటి మహావ్యక్తి యుద్ధసమయంలో బ్రిటిషు మంత్రివర్గానికి నాయకుడుగా లభించడం బ్రిటిషు ప్రజలభాగ్యమని మొదట చెప్పాం. యుద్ధంలో విజయం సాధించటానికి చాలినవ్యక్తి, శాంతిని సంస్థాపించటానికి సమర్థుడని చెప్పలేము. మహనీయుల కుండదగిన గుణాలలో కొన్నిమాత్రం చర్చిల్‌గారిలోవున్నవన్నాం. తక్కిన వాటిని కూడా పూరించుకొని చర్చిల్ తన మహనీయతను సార్థకం చేసుకోగలడా? చేసుకోలేకపోతే, చర్చిల్ యుద్ధం గెలవనూవచ్చు; శాంతిని వోడనూవచ్చు. భారత పారతంత్ర్యం తొలగంది, ప్రపంచానికి శాంతి ఎక్కడ? యుద్ధానంతరం బ్రిటిషు ప్రజలు చర్చిల్ మంత్రి త్యాన్ని యినాత్యాగం చేస్తారే గాని, విజయాన్ని చేజట్టి, శాంతిని కోల్పోయే టంతటి అవివేకులు కారని మా విశ్వాసం.

ట్యునీసియా యుద్ధం:

జెడీడాకు తూర్పున యుద్ధం

230 శత్రువిమానాల విధ్వంసము

సూసా - గేబిసు ప్రదేశంలో యుద్ధం

లండను, నవంబరు 30:—

సూసా, గేబిసు ప్రదేశంలో యుద్ధం జరుగుతున్నట్లు ఆదివారం రాత్రి జర్మన్ కంట్రోలులోనున్న పారిసు రేడియో చెప్పెను. సూసా ట్యూనిసుకు దక్షిణంగా 26 మైళ్ల దూరంలో ఉంది. దానికిన్న గేబిసుబేలోని గేబిసుకు మధ్య సముద్రతీరం 170 మైళ్లు పొడుగున్నది. ఈ తీరమునకు మిత్రసేనలను బంపి త్రిపోలీనుంచి ట్యునీషియాకు ఆక్సిసు సేనలు చేరకుండాచేయాలని ఆలోచన.

లండను, నవంబరు 30:—

ట్యూనిస్‌కు, బిజెర్టాకు మధ్యనున్న రైలుమార్గంమీద జెడీడాతను రైలుజంక్షను కలదు. అది ట్యూనిస్‌కు వాయవ్యంగా 12 మైళ్ల దూరంలో ఉన్నది. జెడీడాకు తూర్పుగా పోరాటం జరుగుచున్నది. కనుక బ్రిటిషుసేన మరికొంత తూర్పుగా ముందుకు పోయిన దని తెలియుచున్నది.

బిజెర్టామీద మిత్రవిమానాలు రాత్రి దాడివెడలి బాంబులు వేసెను.

230 విమానాల వినాశనం

గత కొలదిదినముల లోను ట్యూనిస్ మీదను, బిజెర్టామీదను, స్ఫాక్సుప్రాంతంలోను 230 విమానాలు నాశనముచేయబడెనని విచీరేడియో చెప్పెనని మొరాకో రేడియోలో ప్రకటింపబడెను.

ట్యూనిస్ సరిహద్దులలో బ్రిటిషుసేన

లండను, డిసెంబరు 1:—

బ్రిటిషు ఒకటవసేన అమెరికను టాంకు దళములో ముందుకు వెళ్లింది. జర్మనులు నేలలో మాటుపెట్టిన మందుగనులను తప్పించుకొని ట్యూనిస్‌నగర సరిహద్దులకు చేరుచున్నది.

అట్టుదీవి జపాను ఆక్రమణ

జపానునావ విధ్వంసము

వాషింగుటను, నవంబరు 29:—

అలూషియను దీవులలోని అట్టు దీవిని జపానువారు తిరిగి ఆక్రమించిరి. అచట పెద్ద వాతావరణ పరిశోధనామందిరము కలదు. అది అమెరికావారి నావికాస్థావరం చాలా పడమరగా దూరంగా ఉన్న కామస్కాట్కాకు సమీపంలో ఆసియాఖండానికి చాలా చేరువగా ఉన్నదిగాని అమెరికాకు కాదు.

నవంబరు 26 తేదీని అట్టుదీవిసద్దనున్న ఒక చిన్న జపాను సరకు రవాణా నావమీద అమెరికను విమానాలు బాంబులు వేయగా ఆ నావ తగులబడినదనిగిపోవుచుండెను. అమెరికను విమానాలలో ఏవిన్నీ నష్టము కాలేదు.

ట్రిపోలీపై బ్రిటిష్ విమానదాడి

రేవు ప్రాంతములో బాంబులు

లిబియాలో యుద్ధము మందగించినది

కైరో, నవంబరు 30:—

మధ్య ప్రాచ్య సైనికాధికారులీ క్రింది ప్రకటనగావించిరి:—

లిబియాయందలి భూసేనలనుండి విశేషము లేమియు తెలియలేదు. నిన్న లిబియాలో విమానసంచలనముగూడ తక్కువగానే యుండెను. విమానవిధ్వంసక శతఘ్నికలు ఒక జర్మను ఫైటరును పడగొట్టిరి.

ట్రిపోలీపై దాడి

నవంబరు 28, 29 రాత్రి మన కొప్పరకపు బాంబర్లు ట్రిపోలీనుండలి నావలమీదను, హార్బరుపైనను దాడిగావించెను. విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయు స్టేషనుపై బాంబులుపడెను. అనాటిరాత్రి బ్యూనిస్, బిజర్టా హార్బరులపైగూడ దాడి జరిగెను. కొప్పమంటలు లేచెను. నిన్న మన కొప్పరకము విమానములు మరల ట్రిపోలీపై కొప్పదాడిగావించెను. స్పానిష్ మైదానంలో ఒక వ్యాపారనావపై బాంబులు సూటిగాపడి మంటలు లేచెను. సామానులు దించుచేవులలో కొప్ప ప్రేలుళ్లు, మంటలుకలిగెను. ట్రిపోలిటానియా తీరమున కాపలకట్టివేయబడియున్న రెండు ఇటాలియను జలవిమానములు నాశనమయ్యెను. యుద్ధములో యితర పెద్ద శత్రువిమానములు చెడిపోయెను. టునీసియాలో రెండురైళ్లపై జయప్రదమగుదాడి జరిగెను. ట్రిపోలీకి పశ్చిమ రోడ్డుమీదనున్న శత్రుశకటములపై బాంబులు వెడజల్లబడెను. ఒక చిన్న కోస్తాస్టీమరుపై గూడ దాడిజరిగెను. అది విస్తారముగా పాడిపోయెను. సిసిలీయందలి కామిసో విమానాశ్రయముపై గూడ రెండు విమానదాడులు జరిగెను. శత్రుఫైటర్లు అడ్డగింపగా మనవైమానికులు వానిని మరలించిరి. ఈ యుద్ధము లన్నిటిలోను మన విమాన మొక్కటిగూడ నష్టపడలేదు. అన్నియు సురక్షితముగా తిరిగివచ్చెను.

రాధాకృష్ణ ఉపన్యాసం

(1-వ పేజి తరువాయి)

నుండియుండలేదు. ఇప్పుడు యిండియాలో బ్రిటిషు సైన్యము మిక్కిలి హెచ్చుగా నుండి ఇండియాలో యిప్పుడేర్పడిన పరిస్థితులను గురించి బ్రిటను దేశము లెవరును అత్యధికమగు నాందోళనమును నిరాశను పొందుట కెట్టిఅవసరమునులేదు- అనియు సభలో తెలుపుటకు నాకు హక్కుకలదు." ఇట్టిప్రసంగములు భారతీయుల ఆత్మలను పూర్తిగా దహించక మానవు. అందువలన భారతీయులలో అత్యధికమైన కినుకయు ద్వేషమును కలుగుట సహజము.

శాంతిస్థాపన - ప్రభుత్వ బాధ్యత

ప్రతి దేశములోను సక్రమ పరిపాలనమునకు భంగము కలుగకుండ చేయుట దొరతనములకు ప్రధానమగు బాధ్యతయే యగును. ప్రభుత్వమునకు ముఖ్యమైన బాధ్యత మరియొకటికూడ నున్నది. దొరతనమువారి పరిపాలనము ప్రజల అంగీకారముమీదను సద్భావముమీదను ఆధారపడియుండవలెను. దేశములో న్యాయమును క్రమమును నెలకొల్పుటకు తగిన పరిస్థితులను ప్రభుత్వమువారు కలుగజేయవలెను. న్యాయ క్రమములకు భంగముకలుగకుండ చేయుట కిది మూలాధారము.

కేవలము కఠినశాసనముల పైననే దొరతనమువారు రాధారపడినయెడల ప్రజలలో సంపూర్ణమగు శాంతియేర్పడదు. యుద్ధకార్యములు సమగ్రముగా కొనసాగవు. ఇందుకు తగిన కార్యక్రమమును దొరతనమువారు నిర్ణయించవలెను.

అమెరికా ప్రకటనలు

ఇండియామంత్రి గారు ఇటీవల ఇల్లు చెప్పియుండిరి:—

"ఇండియాలో అన్నిపక్షముల వారికిని కూడా జాతీయభావము కలదు విదేశీయుల యాజమాన్యము లేకుండ భారతీయులే భారతదేశ భావిరాజ్యాంగ విధానమును నిర్ణయించవలెనని యిప్పుడు యిండియాలో అన్ని పక్షములవారును ప్రజలందరును కూడ కోరుచున్నారు. గాని యేదో ఒక పక్షమువారు మాత్రమే యిటుల కోరుటలేదు. "ఈ విషయములో భారతీయుల సంకల్పము పూర్తిగా కొనసాగుటకు బ్రిటను దొరతనమువారును బ్రిటన దేశీయులును భారతీయులకు మనఃపూర్వకముగా తోడ్పడెదమని బ్రిటను దొరతనమువారి రేడియోద్వారా ప్రపంచములో అన్నిదేశములకును ముఖ్యముగా భారతదేశమునకును త్రికరణశుద్ధిగాను ప్రమాణపూర్వకముగాను బహిరంగముగ వాగ్దానము చేసియున్నారు. ఈ విషయము భారతీయులకును ప్రపంచములో అన్నిదేశములవారికిని మిక్కిలి స్పష్టముగా తెలిసియే యున్నది. ఆ విషయమునే నేను నేడు మరల ప్రమాణపూర్వకంగా మరియొకసారి తెలుపుచున్నాను."

భారతీయుల సంశయాలు

"కాని యుద్ధము ముగియువరకును బ్రిటను దొరతనమువారు తమ వాగ్దానమును నెరవేర్చుటకు వీలులేదు." అని బ్రిటను దొరతనమువారి ప్రస్తావు చెప్పుచుండుటవలన భారతీయుల మానసములలో సంశయములు కలుగుచున్నవి.

యుద్ధములో గల్గిన పథపరివర్తనమునకు సంతోషము గల్గుచున్నది. 1943 లో మిత్రమండలికి విజయముగల్గుట నిశ్చయము. ఐతే సైనికవిజయముగూడా కావలెనంటే అధికారమున్నవారట్ల సమానత్వాన్ని స్వాతంత్ర్యాన్ని స్థాపించవలెను. అని చెప్పిరి.

అంతటి సర్ రాధాకృష్ణన్‌గారు విద్య యొక్క పరమార్థమును వివరించుచు మానవుని భావములకు తగినశిక్షణము విద్యతో గల్గునని చెప్పిరి. భారతదేశము జాతీయతలోను, విజ్ఞానమునందును విశ్వవ్యాప్త వైఖరిలో నుండును. ఇతర దేశములతో సంబంధము లేనట్లుండదు అందుచేత విశ్వమానవజాతి సముద్ధరణమే కర్తవ్యమని పనిచేయుట భావ్యమని చెప్పి సర్ రాధాకృష్ణన్‌గారు తమ యుపన్యాసమును ముగించిరి.

ఫ్రెంచి నౌకాదళావసానము

టులానునుండి తప్పించుకున్న ఫ్రెంచి జలాంతర్గాములు

లండను, నవంబరు 30:—

టులాను రేవులోని ఫ్రెంచి యుద్ధనావలు ఇంకా తనుబరుచు చేయున్నవి. (1) ఆర్జీర్సు (2) కూర్బే, (3) కాల్బర్టు అను మూడు యుద్ధనావలు ఇంకను తనులబడుచు నే యున్నవి. ఆ పొగ టులానునగరమంతటను అవరించినది. టులానులోని ఆయుధాగారములో తిరిగి పని సాగింపబడుచున్నది. స్ట్రాసుబోర్గు అను పెద్ద యుద్ధనావ ధ్వంసం చేయుటకు నీళ్లలో 9 అడుగులవరకు మునిగియున్నది.

ఫ్రెంచిసైన్యం రద్దు

నేటిరాత్రితో ఫ్రాన్సులోని ఫ్రెంచి సైన్యం జర్మను అధికారులచే గద్దు చేయబడినది. నౌకాదళ భటులు కూడా నూఫీచేయబడుచున్నారు. రోజు 1॥ 2 వేలు మొదలు 3 వేలవరకు ఫ్రెంచి నౌకాసైనికులు నారిపటాలములనుండి తొలగింపబడుచున్నారు.

తప్పించుకొన్న ఫ్రెంచి జలాంతర్గాములు

టులానునుండి తప్పించుకొని పోయిన ఫ్రెంచి జలాంతర్గామియొక్క ఆర్జీర్సు తీరమునకు నేటిసాయంకాలం చేరింది. దీని పేరు నార్వాసీ. కాసాబ్లాంకా అనుమరొక ఫ్రెంచి జలాంతర్గామికూడా ఆర్జీర్సుతీరమునకు చేరింది, అని ఆర్జీర్సురేడియో ప్రకటించెను.

అడ్మిరలు లాబోర్డు సిబ్బంది

సముద్రపు పాలెరి

జూరిచ్, నవంబరు 30:—

టులాను రేవులో ఆత్మనాశము జేసుకున్న ఫ్రెంచి నౌకాదళాధిపతి అడ్మిరలు లాబోర్డు, ఆయన సిబ్బంది ఉన్న ఫ్రెంచి యుద్ధనావ స్ట్రాసుబుర్గు యింకా నీటిమట్టం మీద కనబడుతుండగా తామే ఓడలో ఉండి మునిగిపోతున్నట్లు ప్రకటించిరని నేడు సోమవారం బాస్లరు నాక్రెమెరు బెర్లిను విలేఖరి గ్రాసెను. అంతేగాక జర్మనులు ఫ్రెంచి యుద్ధనావలను పట్టుకోకుండా ఒడ్డున ఉన్న ఫిరంగులు యుద్ధనావలమీద కాల్చెననియు ఒక పెద్ద యుద్ధనావనుండి అడ్డముగా యితర నావలమీద కాల్చి ముంచివేసెననియు ఆ విలేఖరి తెల్పెను.

బార్సిలోనా రేవులో ఫ్రెంచి జలాంతర్గామి

మాడ్రిడు, నవంబరు 30:—

బార్సిలోనా రేవుకు వచ్చిచేరిన ఫ్రెంచి జలాంతర్గామి ఐరిసుమీద స్పానిషు నౌకలపనివారు యెక్కి నేడు ముఖ్యమైన భాగములను ఊడదీసి దాన్ని పనికిరాకుండా చేయుచున్నారు. ఈనావ టులానురేవునుంచి శుక్రవారం యీరేవుకు వచ్చెను ఆనౌకాధిపతిని 48 గంటలలోగా వెళ్లిపొమ్మని ఉత్తరువుచేసిరి. అందులో ఉన్న 40 మంది నావికులు నిన్న సాయంత్రం నిర్బంధింపబడిరి.

టులానునుంచి తప్పించుకున్న మరొజలాంతర్గామి

మాడ్రిడు, నవంబరు 30:—

టులానునుంచి తప్పించుకున్న మరొక ఫ్రెంచి జలాంతర్గామి నాలుగోది నాలెన్సియా రేవులో వచ్చి అంతట 24 గంటలలోగానే ఉత్తరాఫ్రికాకు గాబోలు వెళ్లిపోయెను.

గోనా తూర్పుసముద్రం ఒడ్డున మిత్రసేనలు

జపాను సైనికశ్రేణుల భేదించి

లండను, డిశంబరు 1:—

మిత్రమండలి సేనలు న్యూగినీలోని గోనా తూర్పుసముద్రపుటొడ్డునకు జపాను సైనిక శ్రేణిని భేదించుకొంటూ చేరెనని నైరృతి పసిఫికు ప్రధానకార్యాలయం ప్రకటనలో గలదు.



నేడు మంగళవారం ప్రకటనలో న్యూగినీ బూనా గోనా ప్రదేశమున తీవ్రమగు యుద్ధము జరుగుచున్నట్లు తెలుపబడినది. మిత్రమండలి భూసేనలు నెమ్మదిగా ముందుకుపోవుచున్నారు. ఈ సేనలకు సైనికబలము తోడ్పడుచున్నది: ఇటీవల పోరాటములో ఏడు జపాను ఫైటర్లు కూల్చబడెను.

గుడాలుకెనారులో జపానుస్త్రీలు పోట్లాడిరి

అక్రానా, (గోల్డుకోస్టు) డిశంబర్ 1:—

గుడాలుకెనారు దీవిలో జపానుస్త్రీలు యూనిఫారంలోనుండి పోట్లాడినట్లు నిన్న సోమవారం సాలమన్సు నుంచి వెలువడిన అమెరికను నావికుడు చెప్పెను. "అడవిలోనుండి మా సైనికులు జపాను సైనికులను పట్టుకొనిరి. ఇట్లేచూస్తే వారు యూనిఫారంలోఉన్న స్త్రీలు" అని ఆయన చెప్పెను.

పసిఫిక్కు సముద్రంలో జర్మనునావ నిరోధం

నైరృతి పసిఫిక్కు, నవంబరు 30:—

8 వేల టన్నుల జర్మను యుద్ధనౌకాదళ సహాయకనావ పసిఫిక్కు సముద్రంలో పశ్చిమభాగంలో కన్పించగా మిత్రసైన్యాలు అడ్డగించెను. ఆ జర్మనునావ ఆత్మ విధ్వంసమొనర్చుకొనెను. ఆ నావలోని 78 జర్మను నావికులు పట్టుకోబడిరి.

టిమారు దీవిలో మాకాబిస్సీ ప్రాంతంమీద బాకాపు, కాపింగు ప్రదేశములమీదను మిత్రవిమానాలు బాంబులు వేసెను.

మిల్నీబే పద్దనున్న విమానాశ్రయంమీదను బాంబులు వేయబడెను.

బూనాపద్దకు వచ్చిన జపాను యుద్ధనావలు

4 జపాను యుద్ధనావలు బూనా వద్దకు తూర్పు జపానుసేనలను దింపుటకు వచ్చెను. ఒక్కొక్కటి 500 పౌనులు గల బాంబులు ఆనావలపై మిత్రవిమానాలు వేసెను. 2 డిస్ట్రాయరు నావలు నాశనమై మునిగినవి. మిగిలిన రెండున్నూ ఉత్తరంగా పారిపోయెను.

న్యూడాలుకెనారులో జపాను నష్టము

శనివారమునాడు న్యూడాలు కెనారులో జపాను సైన్యానికి చాలా నష్టమైనదని న్యూజీలాండుకు పడమరగా ఒక శత్రునావలను తన్నించెను దానిమీద మిత్రవిమానాలు బాంబులు వేసెను.

రష్యా యుద్ధం

(1-వ పేజి తరువాయి)

కోవోకు 36 మైళ్ల ఉత్తరమునన్న రోమాష్కిన్ అను స్థలమువరకు వచ్చెను.

కలాముక్ ప్రదేశంలోను రష్యను విజయం

డాన్-వాల్గాలమధ్య శత్రుసేనలను యీ విధముగా చుట్టుముట్టుటతోపాటు, క్రాస్నోడారు రైలుమార్గమునకు తూర్పున కలాముక్ దీవుభూములలో గల జర్మను సేనను కూడ రష్యనులు చుట్టివేసిరి.

జర్మనుల అఖరు ప్రయత్నములు

డాన్-వాల్గాలమధ్య ఇరికిపోయిన తమ సేనలను రక్షించుకొనుటకై జర్మనులు అఖరు ప్రయత్నములు చేయుచున్నారు. అపరిమితమగు నష్టితివల్ల వారికి కలిగిన తెంపుకు ఈ ప్రయత్నములు నిదర్శనముగా నున్నవే కాని వాటివల్ల ఎక్కువ ప్రయోజనము కలుగు అవకాశములేదు. జర్మనులు విమానములపై ఇచ్చటికి కొంత క్రొత్తసేనను తీసికొని వచ్చి దింపిరి. డాన్‌కంపునద్ద ఒకచోట 3 మైళ్లు పొడుగునను సాగించినట్లు రష్యను ప్రకటనలో కలదు. నవంబరు 26 వ తేదినుండి 30 వ తేదివరకు ఇచ్చట మరణించిన శత్రుసైనికులు 20 వేలకన్న తక్కువ యుండరు.

అడ్మిరలు డిలాబోర్డీ

బాస్లలోనా, నవంబరు 30:—

అడ్మిరలు ఫ్రెంచి నౌకాదళ నాయకుడు అడ్మిరలు డిలాబోర్డీ జర్మనుల చేతులలో కిట్టినట్లు యీరాత్రి ఫ్రెంచి నౌకావర్తుల వల్ల తెలిసినది. ఆయనను ఈస్సయెను ప్రాంతాన్నులో ఖైదుచేసిరి.

భయపడి ఇక్కడ తమకు గల కోటలను వదలిపెట్టి వెనుకకు పోయిరి. అచ్చట ఒక రష్యనుసైనవారి కొరకు తయారుగానుండెను. ఈ విధముగా నిస్సహాయమైన జర్మను సేనకు విమానములు మీదనే ఆహారపదార్థములు రావలసియున్నవి. ఆ విమానములు వచ్చేకమును రష్యనులు నేలగూల్చుచున్నారు.

స్టాలిన్‌గ్రాడులో

స్టాలిన్‌గ్రాడు నగరములో ఫ్యాక్టరీ ప్రదేశములో ఉభయపక్షములును ఫిరంగులతో మారణయుద్ధము చేసెను. నగర దక్షిణ రిజర్వుద్ద చాలా సైనిక స్థావరములను జర్మనులు పటాలములు నాశనమైనవి. ఒక జర్మను పటాలము కొల్పోయిరి. సాంగ్రాసు విమానమును రష్యనులు 3 మైళ్లు పొడుగునను సాగించినట్లు రష్యను ప్రకటనలో కలదు. నవంబరు 26 వ తేదినుండి 30 వ తేదివరకు ఇచ్చట మరణించిన శత్రుసైనికులు 20 వేలకన్న తక్కువ యుండరు.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY LTD.

బొంబే మ్యూచుయల్
లైఫ్ అష్యూరెన్సు సొసైటీ,
లిమిటెడ్.
(స్థాపితము 1871.)
భారతదేశమందు అనాదిగానున్న
గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.
గత 70 సం॥ నుండి భారతదేశమునకు
సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:
బొంబే మ్యూచుయల్ బిల్డింగు,
ఫోర్టు, బొంబాయి.
సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.
ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్
సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్లీపన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, పారంగపాణి కోయిల్ స్ట్రీట్, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.

"ఈ మందుబిళ్ళ నవ్వు పుట్టించు హాస్యము.—నవ్వుల తుపాను—" అని మీరు చెప్పవలిసివస్తుంది చూచిన తరువాత.

కుణ్ వా రా బాబ్

(బ్రహ్మచారి తండ్రి)

హిందీలో

కిశోర్ సాహూ (ఫ్లన్ర్తిలన్ లో పేరొందినవారు) ప్రతిభుదాన్ సప్తపటేంచిన చిత్రము.

"కంగన్" "బుధన్" & "వయసన్ సార్" వంటి టాకీలను తయారుచేసిన

ఎన్. ఆర్. ఆచార్యగారి ప్రొడక్షన్.

సంగీతం: రామచంద్రపాల్ (బాంబేటాకీస్)

ఇపుడు బెజవాడ, శ్రీ సరస్వతి పిక్చర్ ప్యాలెస్ లోను

బెంగుళూరుసిటీ, మూవీలాండ్ టాకీస్ లోను ప్రదర్శింపబడుచున్నది.

బుకింగుకు:— Telegrams: Indar.

డర్క్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు,

హైదరాబాద్ (డెక్కన్) & మెనుకూరు సిటీ.

హిందూదేశములో బలహీన జనులకు

ఒక సుప్రసిద్ధ డాక్టరు సలహా

ఇండియాలోని జనులు ఇతర జాతీయుల కంటె, బలహీనత, ధాతుపుష్టి లోపించుట మొదలగు వ్యాధులచే మిగుల బాధపడుచున్నారు. వ్యాపారులు తమ ప్రకటనలచే జనులను ఆకర్షించి తమ మందులచే వారి ఆరోగ్యమును పోగొట్టెదరు. ఇటువంటి ప్రకటనలను చూచి, మీ ఆరోగ్యమును ధనమును పోగొట్టుకొనకండు. హిందువులయొక్క బలహీనత మొదలగు వ్యాధులను పోగొట్టి, ధాతుపుష్టి కలిగించుట, ఆయుర్వేద యునాని వైద్యనిపుణులు ఒక అమూల్యమైనమందును కనిపెట్టిరి.

ఈ మందును ఉపయోగించుటవలన వేలకొలది మంది కోలుపోయిన యౌవనమును మరల పొంది సుఖజీవనము గడుపుచున్నారు. ఇదివరకు డాంబిక ప్రకటనలమూలముగ ధనము ఆరోగ్యము పోగొట్టుకొన్నవారు యిప్పుడైనను ఆరోగ్యమును సంపాదించి సుఖజీవనము చేయుడు.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

ఏడుదినములలో యౌవనశీర్షశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీకాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినము నుండి మీలో క్రొత్త బలము గలిగినట్లు తెలియును. ఏడవదినము పరిపూర్ణారోగ్యమును బలమునుపొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందులపేర "రేజూవిన్".

ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు శీఘ్రశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. మేము "రేజూవిన్" ఒకవారములో పూర్ణబలమును యిచ్చునియెడల, ఖరీదువాపసు యిదము" అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల మందుపెల రూ. 5/- తపాలవార్జి రు 0-8-0 ప్రత్యేకం.

గమనిక:— ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

Address:
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.B.41, DELHI.

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికి సంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టు పట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సందేహముగా పోవును. చెవిటివారు స్వచ్ఛముగావిందురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరని చెవుడైనను, జ్వరములవలన గాని, నరములబలహీనతవలన గాని గొంతునవలన గాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్ల గాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును. చీము కారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈ ఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు. 5 పోస్టేజి అ. 9

ఏజంట్లు:—ఆప్పా అండు కంపెనీ, 16, టేలర్స్ రోడ్డు, కిల్పాక్, మద్రాసు.

కర్నూలుజిల్లాలో ఆహారపదార్థములకు కరవు

జొన్నలులేనందున బీద లనుభవించుచున్న బాధలు

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, నవంబరు 27:— (మకొం) పత్తికొండ.

యీ జిల్లాకేంద్రముచుట్టూ నున్న నందికొట్కూరు, ఆత్మకూరు, డోణ, పత్తికొండ మొదలగు తాలూకాలలో గతవారం నుండి ప్రజలకు ముఖ్యముగా కావలసిన ఆహారవస్తువు లగు జొన్నలు, కొర్రల దొరుకుట దుర్లభమైనది.

కర్నూలుపట్టణంలో స్థితి

కర్నూలులో యింతకు పూర్వం దినమునకు 80 బస్తాలు వైగా ప్రజలు కొనుచున్నప్పటికిన్ని గత మూడు వారాల నుండి దినమునకు 20 బస్తాలవైగా ప్రజలకు దొరుకుటలేదు. కొద్దిమంది వర్తకులు ప్రజలకు కావలసిన జొన్నలు సరఫరాచేయునిమిత్తం తమలో తాము చందాలు పోగుచేసి ఒకేచోటలో ప్రజలకు కావలసినంత సరకును విక్రయించుచుండిరి. అనేక దుకాణములలో దొరుకుచుండిన సరకు ఒక స్థలములోనే దొరుకుచున్నందువల్ల ప్రజలు క్రిక్కిరుసుకొని అన్నుటకు కష్టములు కలిగెనుగా వర్తకులు తమ చేరకాదని అధికారులతో విన్నవించుకొనిరి. అధికారులు కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు వారిని యీజొన్నల సరఫరాప లను తీసుకొమ్మని సలహా యివ్వగా ఆ ప్రకారం వారు యింతవరకు చేయుచున్నారు. దినం ప్రతి ఒక్కరికి రెండు పళ్లుపైగా యిచ్చుటలేదని ఉత్తరువు వేసియున్నందువల్ల ప్రతియింటికి కొనుక్కువగా కావలసియున్నవారు తమ పిల్లలు స్త్రీలతో సహా అచ్చటికివచ్చి కూచుండి తమ వంతుప్రకారము తీసుకొని పోవుచుండిరి మొన్న సోమవారం వారు సుమారు 10,000 పైగా స్త్రీలు, పురుషులు నుండువారు కొంతసేపటికి జొన్నలు యివ్వనందున ప్రజలందరు జొన్నలున్న ప్రదేశమునకు గుంపుగా కొద్దిమంది పిల్లలు క్రిందపడి నలిగిపోయిరి. చాలాసేపటి పోలీసు వారు యిచ్చుట లేనికారణమున ఇది జరిగెనని పట్టణపుర తెలుపుచున్నారు. యిప్పుడు పనివారికి ప్రతి ఒక్కరికి ఒక పళ్లజొన్నలు కొరుకుట దుర్లభముగా నున్నది.

సరకు సప్లయి యిబ్బందులు

కర్నూలు పట్టణమునకు కావలసిన సరకు నందికొట్కూరుతాలూకా నుండి ఇంత సరకు తెచ్చునుండిరిగాని ఆ తాలుకా ప్రజలు తమ తాలుకాలోని సరకును యితర పోట్లకు యెగుమతి చేయకూడదని అధికారులకు తెలుపుకొనుచున్నారు గాన యిక మీదట కర్నూలుకు సరకు వచ్చుదారి కనబడుటలేదు. డోణ, పత్తికొండ, తాలూకాలలో యిదే పరిస్థితి ఉన్నందువల్ల అధికారులే స్వయముగా స్వంతి డిపోలు తెరచి ప్రజలకు కావలసిన ఆహారవస్తువులు సరఫరా చేసినగాని యీ క్లిష్ట పరిస్థితులకు నత్యంతరము కనబడుటలేదు.

పత్తికొండస్థితి

పత్తికొండ గ్రామములో సుమారు 8000 పైగా ప్రజలున్నప్పటికిన్ని వర్తకులు ఆహారవస్తువులు విక్రయించుట మానుకొన్నందున కో-ఆపరేటివు సొసైటివారు అమ్ముచుండిరి. యీవార ప్రారంభమునుండి వారికి జొన్నలుకాని కొర్రలుగాని దొరుకుట లేనందున వారు యీ రెండు సరకులను విక్రయించుట మానివేసిరి. ప్రజలలో విరుత్సాహము కలిగి అధికారులకును, గ్రామ పెద్దలకును పల్లె తెలుపుకొనుచున్నారు యింతవరకు యెవరు గాని తగు యేర్పాటులు చేయలేదు.

ధర్మవరం తాలూకాలో పంటల స్థితి

ధర్మవరం, నవంబరు 28:—

ఈతాలూకాలో నీటివసతి నూనులు, పల్లములు, నూతులు, కొట్టలు విరివిగ పండి రావలసియుండెను. కాని యీసారి కొంత మందికి వత్తిపధాన్యము కూడా పండలేదు. వేరుసెనగపంట దాదాపు లేదనియే చెప్పవచ్చును. పశువులకు మేత యెట్లులభించునో తెలియకున్నది. ఈ యీసారి చెఱువుక్రింద భూములలో పూర్తిగా సెనుగక యెండిపోయిన వరిగడ్డి కోసివేయాను రైతులు నగచుచున్నారు. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ సంగీపురం నరసింహాచార్యులుగారు

ధర్మవరం, నవంబరు 27:—

శ్రీ సంగీపురము నరసింహాచార్యు లను వారు మొన్నరాత్రి మరణించిరి. చనిపోవు సరికి వీరివయస్సు 86 సంవత్సరములు మాత్రమే. సంస్కృతాంధ్రములు చక్కని సాహిత్యజ్ఞానము వీరి కుండినది. గొప్ప భూస్వాములయి చాలామంది కాశ్రితులుగా నుండిరి. (స్వ. వి.)

నవ్యసాహిత్యపరిషత్తు

ఏలూరులో ఆహ్వానసంఘం యేర్పాట్లు

ఏలూరు, నవంబరు 30:—

ఈ సంవత్సరము నవ్యసాహిత్యపరిషత్తు ఏలూరునందు జరుపదలంచినందున తన్నిమిత్తమై ఏర్పడిన ఆహ్వానసంఘసభ్యుల సమావేశ మొకటి శ్రీ కలగర నాగభూషణం గారి అధ్యక్షతను జరిగెను. సభయందు శ్రీ విస్సా అప్పారావు పంతులుగారు (రాజమండ్రి ఆర్ట్సుకాలేజి వెనుకటి ప్రిన్సిపల్) గారు ఆహ్వానసంఘాధ్యక్షులుగనూ శ్రీయుతులు కలగర నాగభూషణం చౌదరి, భోగరాజు బుచ్చిరామయ్యగార్లు కార్యదర్శులుగనూ, మరికొందరు సభ్యులతోనూ, ఆహ్వానసంఘ మేర్పరుపబడెను. పరిషత్తు డిసెంబరు 24, 25, 26, 27 తేదీలలో జరుపుటకు నిశ్చయింపబడెను. పరిషత్తునకు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి నధ్యక్షులుగ ఆహ్వానించుటకునూ, శ్రీ వేటుల సత్యనారాయణగారికి సన్మానము జరిగించుటకునూ కూడ నిశ్చయింపబడెనని తెలియుచున్నది. పరిషత్సందర్భమున నూతనరచనలు, పుస్తకముల ప్రదర్శనమును, చిత్రకళాప్రదర్శనమునూ జరుపబడును. నాటకములు వగైరా మున్నగు ప్రదర్శనములు జరుపుటకు కూడ ఏర్పాట్లు చేయబడుచున్నవి. (స్వ. వి.)

ఆంధ్రాయుర్వేద వైద్య సమ్మేళనము

రజతజయంతి

కంకిపాడులో జరుగును

ఆంధ్ర వైద్యమండలి అధ్యక్షులు డా॥ ఆచంట లక్ష్మీపతిగారిట్లు వ్రాయుచున్నారు:—

ఈ సమ్మేళనము జనవరి ఆఖరువారంలో తమ గ్రామమునందు జరుపుటకు బెజవాడకు 10 మైళ్ల దూరంలో నున్న కంకిపాడు ఫిర్కా పౌరులు ఆహ్వానించియున్నారు.

అధ్యక్షుని ఎన్నిక డిసెంబరు 25 తేదీలోగా జరుగవలసియున్నది. ఇందునిమిత్తమై అన్ని జిల్లాలనుండి మండలిసభ్యుల పట్టిక డిసెంబరు 15 తేదీలోగా నాకు చేరవలయునని హెచ్చరించుచున్నాను.

ఔషధాది ప్రదర్శనము

ఆంధ్ర ఆయుర్వేదవైద్య సమ్మేళనముతో పాటు ఔషధాదిప్రదర్శనము జరుపుటకు ఆహ్వానసంఘ మేర్పడి సభానిర్వహణమునకు కావలసినఏర్పాట్లు జరుపుచున్నవి. ఆహ్వాన సంఘాధ్యక్షులు చోడవరపు మధుసూదనరావుగారు బి. ఏ. బి.ఎల్., ప్రధాన కార్యదర్శి వైద్యవిద్వాన్ బోనుమద్ది రామమూర్తిగ నున్నారు.

గుంటూరు మార్కెటింగ్ ఫెడరేషను

నవంబరు 23:— రైసులు పండించు కర్షకుల కొనుగోలు-అమ్మకం విషయంలో మధ్యవర్తుల లాభాలు అరికట్టుటకు గాను, రిజిష్టరుచేయబడిన గుంటూరుజిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషను లిమిటెడ్-సంస్థను, గుంటూరు డిప్యూటీ రిజిస్ట్రారు ప్రారంభించారు.

మార్కెటింగు ఫెడరేషనకు శ్రీయుతులు గోగినేని లక్ష్మీనారాయణ (యమ్. ఎ. బి. యల్), కొమ్మూరు కాశీవిశ్వనాథంగారలు, అధ్యక్ష-ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి.

శ్రీ॥ శ్రీ॥ మేనకూరు సీతారామరెడ్డిగారు

నెల్లూరు, నవంబరు 26:—

శ్రీ మేనకూరు సీతారామ రెడ్డిగారు నిన్న (25-11-42) సాయంకాలము కీర్తిశేషులైరి. వీరు బుచ్చిరెడ్డిపాళెంలో గొప్ప కుటుంబమునకు చెందినవారు. కావలితాలూకా బోర్డు అధ్యక్షుడుగాను నెల్లూరుజిల్లా కాంగ్రెసు సభ్యుడుగను, ఆంధ్రరాష్ట్ర సభ్యుడుగాను ఉండిరి. వీరు కొత్తపలు కట్టించుచు ఆ సారవులవీద ఎక్కి అక్కడ నుండి జారి క్రిందపడగా బుచ్చిరెడ్డి పాళెం నుండి నెల్లూరు ఆసుపత్రికి తీసుకొనిరాబడి అచ్చట చనిపోయిరి.

FREE

EARN Rs. 10/- PER DAY. You can easily earn Rs. ten per day without any investment in your spare time. No labour. No secrecy. Thousands have been benefitted. Ask for samples. Full particulars sent FREE.

LONDON COMBINE (REGD.) LAHORE

కాశ్మీర్ ద్రాక్ష, తమ, అయాసములకు క్షీరసముద్రం పాలసీ.

మదనకామేశ్వరలేహ్యం

మేహము, శుక్రాక, నిస్సత్తువ, నుల్లపట్టుట, అతిమూత్రమును వారించి మిక్కిలి వీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 3 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/8

వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.

పి. శి. ఏ. అండు కంపెని,

ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

స్వాతంత్ర్య ప్రకటన

అమెరికావాసులందరుకూడి 1776, జూలై నాలుగవ తేదిన "స్వాతంత్ర్య నిర్ధారణ పత్రము" నొకదానిని సృష్టించుకొనిరి. "స్వేచ్ఛా జీవనము మా జన్మహక్కు" అని వారందు ప్రకటించుకొనిరి. నూటయేబది సంవత్సరముల తరువాత, ఇప్పుడు వారి తమ ప్రెసిడెంట్ రూజవెల్టు చేత, ఎల్ల మానవులజీవిత హక్కైన స్వాతంత్ర్యమును పునర్నిర్ధారణ గావింపజేసిరి:

- వాక్స్వాతంత్ర్యము
- లేమిలేకుండుట
- స్వేచ్ఛా మతావలంబనము
- నిర్భీతి.

అను నీ హక్కులు జగమునుండి మటుమాయమగుట అమెరికా దేశజులెన్నటికిని సహింపరు. కావున, మానవజాతినంతను బానిసలుగా జేయ నుంకించుచున్న దస్యుశక్తులను మొదలంట నాశనముజేయుటకు మిత్రరాజ్యములతో కలసి వారు ప్రతిజ్ఞ గావించిరి.



భూగోళమం దెల్లెడల మానవ స్వాతంత్ర్యమును రూపుమాపుటకు సంకల్పించి వందుపడిన శత్రుబలములను ఎదుర్కొని, అణచివేయుటలో సాయపడుటకై అమెరికా సంయుక్త రాష్ట్రసైన్యములు దీంచుటకుగాను వచ్చియున్నవి.

అమెరికా మానవ స్వేచ్ఛకై పోరాడుచున్నది

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికావారి ప్రకటన.

రసాయనములు

కాస్టిక్‌సోడా, కాస్టిక్‌పొటాష్, కోబాల్టు ఏసిటేట్, కోబాల్టు లెవోలీట్, హారతి కర్పూరమువాడి, కార్బన్ బ్లాక్, ఆయిల్ పెప్పర్‌మెంటు, మెంతాల్ క్రిస్టల్, సున్నటర్పెంటైన్, రోజిన్, క్రీసోట్ ఆయిల్, టర్కీ రెడ్ ఆయిల్, డిస్‌యిన్‌ఫెక్టెంట్సు, అంటిమని ఆక్సైడ్, బొరాక్సు, సోడ్‌స్టోన్ పౌడర్ వగైరా దొరకును.

మీరు యింకోచోట కొనుటకు ముందు మావద్ద విచారించండి.

SWAIKA CHEMICAL & MINERAL CO., LTD.,
28A, POLLOCK STREET, CALCUTTA.
Phones—Cal, 6171—72 (2 lines). Telegram—"PADLOCK"

మీ భవిష్యత్తు

మీయొక్క, మీరు అతిగాఢంగా ప్రేమించువారియొక్క భవిష్యత్తు మీచేతుల్లో వుంది. కాపాడటం గాని, చెరచటంగాని అంతా మీదే భారం. రేపటిసంగతి ఆలోచించకుండా కాలం, గడుపుతూవుంటే, మీకు యివ్వాళ, కల్గిన అవకాశాలన్ను పోగొట్టుకుంటారు.

మీకేదో కొంత ఆదాయం వుంది. అందులో కొంత ఇన్సూరెన్సు పాలసీకి నేడే కేటాయించడం మీ కర్తవ్యం.

భారత్ ఇన్సూరెన్సు మీ అవసరాలకు సరిగ్గా సరిపోవు పాలసీని యిస్తుంది. అది మీకొరకు మాత్రమే సృష్టించారా అనిపిస్తుంది మీకు.

భారత్ పాలసీని కొని నిర్విచారంగా వుండండి

భారత్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

దక్షిణ యిండియాలో బ్రాంచీలు:
వెల్లూరు, మధుర, తిరుచూరు, బెంగుళూరు, తణుకు, సికింద్రాబాదు (సక్కన్).

గుంటూరులో చీఫ్ ఏజన్సీ కలదు.

Do you want A GOOD JOB?



THE ROYAL INDIAN NAVY

REQUIRES MEN QUALIFIED IN THE FOLLOWING TRADES:

MECHANICAL ENGINEERING
RADIO ENGINEERING
ELECTRICAL ENGINEERING
JOINERY & SHIP CONSTRUCTION

Good Pay & Allowances, Free Food & Good Prospects for the right men

Applicants should be between 18 to 30 years of age, of matriculation standard and should possess a Diploma or Certificate from a Technical Institute or College, or have served four years apprenticeship in an engineering firm or dockyard.

Apply to the nearest TECHNICAL RECRUITING OFFICE or write to: A.G. 3(b) RECRUITING DIRECTORATE, ADJUTANT GENERAL'S BRANCH, GENERAL HEADQUARTERS, NEW DELHI.

ధార్వారు స్టేషను ఆవల బాంబు ప్రేలుడు

బెంగాలు సం. రా. సులలో సమష్టి జరిమానాలు

కరాచీలో స్త్రీల అరెస్టు

ధార్వారు, నవంబరు 30:— ధార్వారుస్టేషనుకు మైలు దూరంలో సప్తపూరు రైల్వే లెవెలు క్రాసింగువద్ద నిన్న బాంబుఒకటి బద్దలయ్యెను. అక్కడ రైలు గేటు-కీపరు పిల్లవాడు ఆబాంబు ఏదో ఆటవస్తువని దాంతో ఆడుకుంటుండగా అదిపగిలెను. దాంతో ఆ పిలవాడికి బలమైన గాయాలు తగిలి ఆసుపత్రిలో చనిపోయెను.

సమష్టి జరిమానాలు

కలకత్తా, నవంబరు 30.— రాధాగాను పెటిలెట్టెంటు కాంపులో రికార్డులు నాశనమైన సందర్భమున ఫరీదు జిల్లా కొత్వాలీపారాపోలీ స్టేషను యిలాకాలో మూడుగ్రామాల వాస్తవ్యులపై మూడువేల రూపాయలు సమష్టి జరిమానా విధింపబడెను.

లక్నో, నవంబరు 30:— అల్లరుల సందర్భంలో ఆస్థికి ప్రాణానికి నష్టం గలుగజేసినందుకు ఫతేపూరు, ఫూలపూరు, గోరఖ్పూరు, అజంగర్, ముజఫ్ఫర్‌పూరులలోని కొన్నిగ్రామముల వాస్తవ్యులపై 31,929 రూపాయలు సమష్టి జరిమానాలు విధింపబడెను.

నాటు బాంబు రివాల్వరువగైరా చిక్కెను

డక్కా, నవంబరు 30:— మైమాండి దక్షిణభాగంలో ఒకయిండ్లలోకి యీ ఉదయం పోలీసువారు పోయి సోదాచేసి, సగలని ఒక నాటుబాంబును, రెండు టాయి రివాల్వర్లను, ఒకటాయి పాకిని, రెండు కత్తులను, పొటాసియం క్లోరైడు నుర్తు లున్న కొన్ని కాగితములను పట్టుకొనిరి. ఈ సందర్భంలో యిద్దరి వాయింటిలోనివారి నరెస్టుచేసిరి.

జిల్లా కాం. సం. కార్యాలయం మూత

నిన్న బంగ్లాబజారులోని జిల్లా కాం. సంఘ కార్యాలయంలో పోలీసువారు ప్రవేశించి అక్కడున్న సామాను తీసి తాళంపెట్టి సీలువేసిరి.

కరాచీలో స్త్రీల అరెస్టు

కరాచి, నవంబరు 30:— నిన్నరాత్రి అరెస్టుచేసిన 31 మంది లో 18 మంది స్త్రీలు గలరు. వారిని విచారించి ఒక్కొక్కరికి 30 రూపాయల జరిమానా విధించిరి. అది యియ్యకుంటే ఆరునెలలు జైలు.

తపాలావెట్టెలో నిప్పు

లక్నో, నవంబరు 30:— ఒకతపాలా పెట్టె తగలబెట్టాలని లోపల ఒకతాడు తగులబెట్టి వేయగా 65 ఉత్తరాలు తగలబడ్డట్లు తెలిసినది.

ఈసందర్భంలో పట్నంలో రెండిందు సోదా చేయబడెను. పోలీసు విచారణ యింకా జరుగుతున్నది.

పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ హత్య

ముద్దయిలకు మరణదండన

న్యూఢిల్లీ, నవంబరు 30:— ఆగస్టు 11 నాడు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ షెరీఫు అనే ఆయనను హత్యచేసిన కేసులో ఇం. పీ. కో 302 304 సెక్షనల కింద ఫిరోజాబాదీను, హజరా సింగు, జగత్‌సింగు అనే వాండ్లకు 3 రిక్షా స్పెషల్ జడ్జి సర్దార్ నవాదు సింగుగారు మరణశిక్ష విధించిరి.

ప్రాసిక్యూషనుకేసు యేమిటంటే గాంధి మహాత్ముని యితర కాంగ్రెసు నాయకులను అరెస్టుచేసిన తరువాత జరిగిన అల్లరుల సందర్భంలో పెద్దగుంపు అగస్టు 1 నాడు రైల్వే స్టేషనింగు అకౌంట్సు ఆఫీసుపై దాడి చేసినట్లును అప్పుడు చనిపోయిన సబ్ ఇన్‌స్పెక్టరు హ్యాట్లీలో ఉండి గుంపుపై తుపాకుల కాల్చగా ఆయనను వెంటాడి క్రాసు సిండి మరవద్ద హత్యచేసినట్లును ఆరోపింపబడినది.

జడ్జిగారు యీఘోరదురంతంలో మరణశిక్ష విధింపదగు నని విధించిరి.

స్పెషలుకోర్టు ఆర్డినెన్సు సెక్షను 8 ప్రకారం లాహోరు హైకోర్టు జడ్జీలు మూనిరుగురు యీశిక్ష విషయమై పరిశీలించే వరకు ముద్దాయిలను ఉరితీయరు.

ఆప్టీ పోలీసు హత్యకేసు

వార్ధా, నవంబరు 30:— 107 మంది ముద్దయిలపై హత్య, దోపిడి మున్నగు తొమ్మిదిసెక్షనులకింద విచారించుచున్న ఆప్టీపోలీసు హత్యకేసులో ప్రాసిక్యూషనువారు వాదములు ముగిసిన పిమ్మట తీర్పు చెప్పెదరు.

నంద్యాల మునిసిపాలిటీ మాజీఅధ్యక్షుని అరెస్టు

తెనాలితాలూకాలో అరెస్టులు

(మా విశేషతరులవద్దనుండి)

నంద్యాల, నవంబరు 28:— యీ పురపాలక సంఘమాజీఅధ్యక్షులును, యిచటి కొప్పభూస్వామియునగు శ్రీయుత దేశాయికుప్పారావు గారిని, యిచటి బవుజ్ సబయిన్‌స్పెక్టరగు శ్రీరామకోటిరెడ్డిగారు రిజర్వుపోలీసు దళముతో వచ్చి, ఇండియా రక్షణచట్టము 129 వ రూలు క్రింద నిన్నటిసాయంత్రమున అరెస్టుజేసి తీసుకు వెళ్లిరి. నిన్నటిరాత్రి శ్రీయుత కుప్పారావుగారిని యిచటి తాలూకా పోలీసుస్టేషనుకు దుంచియుంచిరి.

అరెస్టు సంతరము శ్రీయుత కుప్పారావుగారి గృహము సోదా చేయబడెను గాని ఆక్షేపణార్హమైన వేమియును దొరకలేదు.

రిమాండు

నంద్యాల, నవంబరు 29:— మొన్నటి సాయంత్రము యిచట అరెస్టుజేయబడిన శ్రీయుత దేశాయి కుప్పారావుగారిని స్థానిక స్పేషలు మేజస్ట్రేటు గారి యెదుట నిన్నటిరోజున పోలీసువారుహాజరు పర్చిరి. పదునైదు రోజులవరకును శ్రీయుత కుప్పారావుగారిని రిమాండు నందుంచుటకు వుత్తర్వు జేయబడెను. అందుచే యిచటి సబ్‌జైలునందుంచియున్నారు.

జామీను నిరాకరణ

ఇండియా రక్షణచట్టముక్రింద యిచట అరెస్టుజేసి సబ్‌జైలునందుంచబడిన శ్రీయుత బి. సత్యనారాయణగారి కేసు మంగళవారము రోజున స్థానిక జాయింటు మేజస్ట్రేటుగారి యెదుట విచారణకు రాగా శ్రీయుత సత్యనారాయణగారిని జామీనుపైని విడుదల జేయవలసినదిగా దాఖలు చేయబడిన అర్జీకాస్తు నిరాకరింపబడెను.

కడపజిల్లాలో అరెస్టులు

కడప, నవంబరు 30:— పులివెందులతాలూకా కోరగుంట్ల గ్రామ వాస్తవ్యులగు శ్రీ బి. వెంకటస్వామిరెడ్డి గారు ఇండియా రక్షణచట్టముక్రిందఅరెస్టుచేయబడి జమ్మలమడుగు సబుజయిలునందు రిమాండు నందుంచబడినట్లు అధికారులకు చేరిన వార్తవల్ల తెలియుచున్నది.

తెనాలితాలూకా గ్రామాలలో అరెస్టులు

తెనాలి, నవంబరు 28:— తెనాలితాలూకా మంగూరు గ్రామంలో శ్రీ కాపుమామ కోటయ్య, శ్రీ గుడయడు బసవపున్నయ్య, శ్రీ చెన్నం బసవయ్య, శ్రీ కంతేటి వెంకటేశ్వర్లు, శ్రీ రాయుడు పున్నయ్య, శ్రీ యడ్లపల్లి అనంతనాగ బసవపున్నయ్యగార్లను తెనాలి పోలీసువారు అరెస్టుగావించి తెనాలి సబ్‌జైలులో రిమాండునం దుంచిరి.

తెనాలి రైల్వే కేసు

నిన్నటినుండి తెనాలి రైల్వేకేసును స్పెషల్ మేజస్ట్రేటు శ్రీ కె. కేశవరావు నాయుడుగారు తిరిగి విచారణ ప్రారంభించిరి. ప్రాసిక్యూషన్ సాక్షులు తిరిగి ప్రశ్నపరీక్ష గావింపబడిరి. ముద్దాయిలతరపున సాక్షులను విచారించుటకు డిశంబరు 4 వ తేదికి వాయిదా వేయబడెను.

అపీలు త్రోసివేత

అనంతపురము, నవంబరు 29:— ధర్మవరంతాలూకా కుంటిమద్ది గ్రామ యువకులు వెంకట్రాచలంశెట్టి, నారాయణశెట్టి అను యిరువురు అనంతపురం సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారు 4 నెలల కారాగారశిక్షను, 15 కొరడా దెబ్బలశిక్షను విధించియుండిరి. దానిపై స్పెషల్ కోర్టు ఆర్డినెన్సు క్రింద జైలు అపీలు అనంతపురం స్పెషల్ జడ్జిగారి కోర్టులో దాఖలు చేయబడెను. జడ్జిగారు అపీలు నిరాకరించుచు ఉత్తర్వుచేసిరి. ముద్దాయిల తరముగ యెవరును వాదింపలేదు.

విడాకులా?

చెన్నపురి, నవంబరు 30:— లాకాలేజి ఆంధ్రసంఘంవారు నిన్న సాయంత్రం మ్యూజియం థియేటరులో, డా॥ జి. రామకృష్ణమూర్తిగారు రచించిన 'విడాకులా?' అనే నాటకాన్ని న్యా॥ సోమయ్యగారి సమక్షంలో ప్రదర్శించారు. శ్రీ గిరి, డి. హేమలత, పి. భానుమతి, పొన్నపల్లి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, శ్రీరామమూర్తి, రామమోహనరావు, అనిరుద్ధరావు మొదలునవారు ఆయా పాత్రలను యథోచితంగా నిర్వహించారు. న్యా॥ సోమయ్యగారు ఆంధ్రవిద్యార్థులు మద్రాసులో చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ కాముకాస్త్రి పాత్ర ధరించిన వెంకటేశ్వర్లు అనే విద్యార్థి నటనా చాతుర్యమును ప్రత్యేకంగా ప్రశంసించిరి. సంఘంవారు హోమ్‌రూలిస్టు ప్రధాన సత్యనారాయణగారి కొక రజత పాత్రను బహూకరించారు. శ్రీ వై. వెంకట్రావుగారి అభినందనాలతో నాటకం ముగిసింది. ఆంధ్ర విద్యార్థిని స్కూలుకుషిన్ నొసంగునిమిత్తం నాటకం ప్రదర్శింపబడినది.

బహిష్టు— కారణంవల్లనైనా, నెలలుతరలుటగాని నిలిచిపోయినదో కు మారి (రిజిష్టరు) గ్యారంటీగా మానిపేయుటకు అద్భుతప్రకారంగా బలుకుపావడము చేకూర్చును. సంతోషవిరోధాలకుకూడా పని చేస్తుంది. రూ. 3/- (పోస్టేజీతో కలిపి).

Mrs. P. DEVEE, F. D. S., (M.A.)
Chenditolla (Russa), Tollygunge
CALCUTTA.

నెరసిన వెండ్రుకలు

పోగొట్టుట.

వెండ్రుకల రంగుతో కాదు. మా ఆయుర్వేదిక్ "శిఖసంజీవని" (సంటెడ్) మాత్రమే నెల్లి వెండ్రుకలను శాశ్వతము నలుపుగా మార్చును. నష్టపోయినచో కొండింతలు ఖరీదు వాపసుకు గ్యారంటీ. కొద్దిగా నెరసిన నెలకు రు 2/- సాధ్యంగా నెరసిన రు 3/-లు. తలంతా నెరసిన రు 4/-.

కామకళ:— పాతుంత్రము ఒక మాత్ర పుచ్చుకొనిన, నుంచి స్థంభనశక్తి కొనసంగును. పుంస్త్వహీనత, స్వప్నస్ఖలనములను పోగొట్టును. 16 మాత్రల ఖరీదు రు. 1/-

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

SANJIWANI AUSHDHALAYA,
No. 44 P. O. Warisaliganj (GAYA).

కురుపులు, మొటిమలు,

(ప్రణాళికు అమోఘమయిన యీ ద్రవౌషధాన్ని వాడి చూడండి.

బజారులోని కెమిస్టులవద్ద దొరకును.

D.D.D. PRESCRIPTION

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

అసమానమైన

రేడియం ఎమరీ తగిన గ్రేడ్ డ్ గ్రెయిన్సులో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 204 మెష్ సప్లయిచేయబడును. ఇక రైసుమిల్లులు, పిండిమరలు, ఎమరీ పేపరు, ఎమరీసుడ్డ తయారు చేయుటకు, గ్రైండింగ్ వీల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆప్టికల్ యిండస్ట్రీ, యెలక్ట్రో ప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి వుపయోగించును. సోల్ ఏజంట్లు:—

ఆనంద బ్రదర్సు,
గోరి బిడ్‌నూర్ (మైసూరు సంస్థానం)
దినపత్రికలు గూడ దొరకును.
సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్,
ఎం. వీరయ్యవీధి, బెజవాడ.

అన్నివిధముల పేగులు కడుపుజబ్బులకు



ఏ వయసులో నైన పుచ్చుకొనవచ్చును

హ్యూలెట్సు మిక్సచరు

మంచి మందులషాపులలోను కెమిస్టులవద్దను దొరకును.

మరియు 10 బౌన్సుల సీసాలలో అమ్మబడును.

12

శ్రీ శ్రీ రత్నప్రభ ఔషధాలయం

బలము, యౌవనము, తేజస్సు నిచ్చును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

రూ. 50,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.



ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయునగు మా "లండన్ న్యూగోల్డు" వ కట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్కొనడమైనది. ఎన్నటికి మూయకుండునందు కెమికల్ బంగారము యిరొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయవీలగును అని ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది. మా యీ "లండన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల లండన్ న్యూగోల్డు, 2 జతల ఫాన్సీ నాజులు, 2 జతల చెవిపోగులు, 2 చేతిఉంగరములు గల ఒక కాంపిలు పెట్టెను యిచ్చివేయుచుంటిమి. యీ తగ్గింపు తీసికొనుటకు మాత్రమే వ్రాసుకొనుము. బొమ్మల క్యాటలాగు ఉచితముగా పంపబడును. 2 (2-124)

LONDON COMMERCIAL CO.,
Post Box 165, (A. P. M.) LAHORE (India).

కలగలుపు గుడ్డతువకల బంగీలు

ఇప్పటికన్నా చౌక ఆర్డర్లు బుక్కు చేయబడిన మా ఖాతాదార్లకు, వరుసవారీగా సరఫరా చేయుచున్నాము. అన్నిరకాల గుడ్డలకు గిరాకీ ఎక్కువగుటవల్ల ధరలు రోజురోజు పెరిగిపోతున్నవి. కాబట్టి, యెంతయెక్కువ సరకు నిల్వచేసుకుంటే అంతలాభాలు పొందవచ్చునని మా ఖాతాదార్లు, వర్తకులకు సలహా యిస్తున్నాము. మేము ప్రస్తుతం సప్లయిచేయగల సరకు యీ దిగువ తెలియపర్చబడినది. మీ ఆర్డరు యిప్పుడే పంపుకోండి లేకున్న.....

అన్నివిధాల నమ్మకంగా వుండటానికి మాపేరే గ్యారంటీ.

ప్రత్యేక మిక్సు నెం. 9080: ఇందులో, జార్‌గెట్, దిస్‌కి-కి-కూస్, టిస్, క్రేప్, చొక్కాగుడ్డలు, కోటుగుడ్డలు, వాయిల్, జాఫర్, సిల్కుటిల్, లాంగ్‌క్లాత్తుగైరా శ్రేష్ఠమైన పెద్దపిల్లకు, నూలుతుంపులు ఉండును. చీరలు, సూటుగుడ్డలుకూడ వుండును. 2 మొదలు 20 కిలో తుంపులు 200 పౌండు రు 805/. 100 పౌండు రు. 404/- 50 పౌండులు రు. 208/-, 20 పౌండులు రు. 85/-.

ఎం. బి. ప్రత్యేక నూలుమిక్సు నెం. 9083: ఇందులో పాప్లిన్, టిస్కటు, చొక్కాగుడ్డలు, కోటుగుడ్డలు, వాయిల్సు, జాఫర్, టిల్, లాంగ్‌క్లాత్తు, మస్లిన్, జన్నిరకాల జాఫర్లు, పంచరకాలు, 2 మొదలు 20 కిలో పొడవుగల తుంపులు, కేవలం నూలువిశుద్ధమే వుండును. 200 పౌండు రూ. 685/-, 100 పౌండులు. రూ. 344/-, 50 పౌండులు. రూ. 173/-, 20 పౌండులు. రూ. 70/-.

కాటన్ క్రేడ్ మిక్సు నెం. 9085: ఇందులో డ్రిల్లు, జీన్, షీటింగుడ్డ మలేసియా మొదలగు గుడ్డలేగాక నెం. 9083 లోని నూలు తుంపుగుడ్డలుకూడా వుండును 250 పౌండులు రూ. 730/-, 200 పౌండులు రూ. 585/-, 100 పౌండులు రూ. 294/-, 50 పౌండులు. రూ. 148/-, 25 పౌండులు. రూ. 75/-.

షరా:— అర్డరుతో మొత్తము విలువలో 4-వ వంతు అడ్వాన్సుగా పంపవలెను. అది లేనిదే ఆర్డరు సప్లయిచేయబడవు. మిగిలినది వి. పి. పి. లేక బ్యాంకు ద్వారా వసూలుచేయబడును. అర్డర్లన్నీ చేరిన వెంటనే రవాణాచేయబడును. సరకుల నిల్వనుబట్టి యుండును. ధరలు బజారు మార్పులనుబట్టి యుండును.

MAISHI BROS.,
Whole Sale Merchants, 418, Kalba Devi, Bombay 2.

ప్రకటన

'ఆస్ప్రో' ధరలు హెచ్చలేదు

ఇందుమూలముగా యెల్లరకు తెలియజేయునదేమనగా, యీ దిగువ సంతకముదారులమగు మేము (ఆస్ప్రో డిస్ట్రిబ్యూటర్లు) అననుకూలమైన యీ పరిస్థితులలో కూడ, టోకు, లేక చిల్లర వ్యాపార ధరలను హెచ్చించలేదు. మా మిత్రులకు, పెక్కుమంది వాడుకదార్లు, తాము హెచ్చు ధరలు చెల్లించినట్లు మాకు ఉత్తరములు వ్రాసినారు. పేరొందిన, నమ్మకస్తులగు, వర్తకులుఇండియా అంతటను సరుకున్నంత కాలము, 'ఆస్ప్రో'ను ప్రజలకు, మేము ప్రకటించిన ధరలకేసప్లయి చేయుదురని యిందుమూలమున తెలియపరచుచున్నాము.

సరఫరాలు తగ్గుటవలన లాభాలు పొందాలనే అభిలాష లేకుండా ప్రజలను పీడించకుండా, నిర్ణీత ధరలకే విక్రయించుచు వ్యాపార నీతిని అనుసరిస్తున్నందుకు, యీ అవకాశాన్ని పురస్కరించుకొని వర్తకులందరికి మాకృతజ్ఞత తెలియపరచుచున్నాము.

(సం.) జె. ఎల్. మోరిసన్ సన్ అండ్ జోన్సు (ఇండియా) లిమిటెడ్.
'ఆస్ప్రో' డిస్ట్రిబ్యూటర్లు:
228, గాంధీరోడ్డు, తిరువళ్ళి, మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.